జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా పరుగు పోటీలు

- విజేతలకు షీల్డులు అందజేసిన మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ గంగిశెట్టి జగదీశ్వర్



కరీంనగర్/హుజురాబాద్/అక్టోబర్ 31/అక్షర న్యూస్: భారత తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి, జాతీయ సమైక్యత దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం (అక్టోబర్ 31) హుజురాబాద్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బాలురు, బాలికలకు పరుగు పోటీలు నిర్వహించారు.జాతీయ ఐక్యతను చాటిచెప్పే ఉద్దేశంతో నిర్వహించిన ఈ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన సాకేత్, మనోజ్ కుమార్, సింధు, అమూల్యలకు ట్రస్ట్ నిర్వాహకులు, సామాజిక కార్యకర్త డాక్టర్ గంగిశెట్టి జగదీశ్వర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి చేతుల మీదుగా షీల్డులు అందజేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, ఉపాధ్యాయ బృందం మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం అనంతరం 560కి పైగా సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి దేశ ఐక్యతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ విశేష కృషి చేశారని తెలిపారు. భిన్నత్వంలో ఏకత్వమే భారతదేశానికి బలమని, జాతీయ నాయకుల ఆశయాలను నేటి విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు.సమాజంలోని పేదలకు, విద్యార్థులకు గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ అందిస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. జాతీయ నాయకుల జయంతి, వర్ధంతి సందర్భంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వారి సేవలు, ఆశయాలను భావితరాలకు తెలియజేయడం అభినందించదగిన విషయమన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, ఉపాధ్యాయులు పవన్ కుమార్, వెంకటేష్, సంజీవ్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు



జమ్మికుంట: భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి, ఉక్కు మహిళగా పేరొందిన స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా శనివారం జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నాయకులు, కార్యకర్తలు పుష్పాంజలి ఘటించారు. దేశానికి ఆమె అందించిన సేవలను, దేశ సమగ్రత, ఐక్యత కోసం చేసిన కృషిని స్మరించుకున్నారు. మహిళా సాధికారతతో పాటు దేశ అభివృద్ధికి ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్స్, చందా రాజు, పొనగంటి విష్ణువర్ధన్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయిని రవి, యూత్ అధ్యక్షులు బుడిగే శ్రీకాంత్, ఏడో వాడు ఇంచార్జ్, పొనగంటి మధు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిరోధక చట్టంపై అవగాహన సదస్సు



కరీంనగర్/జమ్మికుంట/అక్టోబర్ 31/అక్షరం న్యూస్: బాల్య వివాహాలను అరికట్టి, బాల బాలికల భవిష్యత్తును కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని వక్తలు సూచించారు.జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రంలో శనివారం జమ్మికుంట, వావిలాల సెక్టార్ మీటింగ్‌లో భాగంగా సొసైటీ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (ఎస్ఆర్‌డీ), జమ్మికుంట ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సంయుక్త ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లకు బాల్య వివాహాల నిరోధక చట్టం--2006పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రమాదేవి, పద్మ మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల బాలికల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడటంతో పాటు, వారి విద్యాభ్యాసం, భవిష్యత్తు దెబ్బతింటాయని వివరించారు. బాల్య వివాహాలను అరికట్టేందుకు అంగన్‌వాడీ టీచర్లు గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.ఎస్ఆర్‌డీ కరీంనగర్ కమ్యూనిటీ సోషల్ ఆర్గనైజర్ గాజంగి వీరాస్వామి (వీరన్న) మాట్లాడుతూ, 18 సంవత్సరాలు నిండని బాలికకు, 21 సంవత్సరాలు నిండని బాలుడికి వివాహం చేయడం చట్టరీత్యా నేరమని తెలిపారు. బాల్య వివాహాల నిరోధక చట్టం ప్రకారం నిబంధనలు ఉల్లంఘించిన వారికి రూ.లక్ష వరకు జరిమానా, రెండేళ్ల వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉందని పేర్కొన్నారు. బాల్య వివాహాలకు సహకరించిన, ప్రోత్సహించిన వారూ చట్టపరమైన చర్యలకు బాధ్యులవుతారని వివరించారు.బాల్య వివాహాల వల్ల బాల బాలికలు అనేక అనారోగ్య సమస్యలు ఎదుర్కొనే ప్రమాదం ఉందని, చిన్న వయసులో వివాహాలు చేయకుండా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రమాదేవి, పద్మ, ఎస్ఆర్‌డీ కమ్యూనిటీ సోషల్ ఆర్గనైజర్ గాజంగి వీరాస్వామి (వీరన్న), జమ్మికుంట మండలంలోని అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

దేశ ఐక్యత కోసం పటేల్ చేసిన సేవలు చిరస్మరణీయం

- బీసీ జేఏసీ గౌరవాధ్యక్షులు చందుపట్ల జనార్దన్, సందేల వెంకన్న

కరీంనగర్/హుజురాబాద్/అక్టోబర్ 31/అక్షరం న్యూస్: పట్టణంలోని స్థానిక గ్రంథాలయంలో భారత ఉక్కు మనిషి, స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయ కృషీవలుడు తిరునగరి రమేష్, గ్రంథాలయ అధికారిణి విప్ప పద్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు చందుపట్ల జనార్దన్, అధ్యక్షుడు సందేల వెంకన్న ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలు దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని కొనియాడారు. చిన్నతనం నుంచే స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని దేశ స్వాతంత్ర్యం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప దేశభక్తుడని పేర్కొన్నారు.భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం ఉప ప్రధానిగా, హోంశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన పటేల్, దేశవ్యాప్తంగా విడివిడిగా ఉన్న 560కి పైగా సంస్థానాలను భారత యూనియన్‌లో విలీనం చేయడంలో కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. హైదరాబాద్ సంస్థానాన్ని సైతం భారతదేశంలో విలీనం చేయడంలో ఆయన చూపిన ఉక్కు సంకల్పం దేశ చరిత్రలో చిరస్మరణీయమని అన్నారు.



పటేల్ సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం 1991లో భారతరత్న పురస్కారాన్ని ప్రకటించిందని, గుజరాత్‌లో ఆయన గౌరవార్థం ప్రపంచంలోనే ఎత్తైన ఐక్యతా విగ్రహాన్ని నిర్మించడంతో పాటు, ఆయన జన్మదినాన్ని జాతీయ ఐక్యతా దినోత్సవం గా నిర్వహిస్తోందని తెలిపారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని భావితరాల పౌరుల్లో దేశభక్తి, జాతీయ సమైక్యతా భావాలను పెంపొందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ ప్రధాన కార్యదర్శి ఇప్పకాయల సాగర్, ఉపాధ్యక్షుడు కొలిపాక క్రాంతి కుమార్, తాటిపాముల కనకయ్య, దొంత హరికిషన్, గంగిశెట్టి జగదీశ్వర్, గాజర్ల బుచ్చిరాజం, శ్రీపాద వెంకటేష్, జి. వెంకటయ్య, జె. అనిల్, కొలిపాక రంగయ్య, ఎం. జ్యోతి, బుర్రి శేఖర్, జె. సత్యనారాయణ, గాదె శ్రీనివాస్, చీకోటి రమేష్, కె. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



కరీంనగర్/ఇల్లందకుంట/అక్టోబర్ 31/అక్షరం న్యూస్: భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి, ఉక్కు మహిళగా పేరొందిన స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కనుమల్ల సంపత్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశానికి ఆమె అందించిన సేవలను, దేశ అభివృద్ధికి చేసిన కృషిని ఈ సందర్భంగా నాయకులు స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గూడెపు ఓదెలు, గ్రామ శాఖ అధ్యక్షులు మూడేళ్ల రమేష్, భోగం సాయిరాం, బండి మల్లయ్య, తోడేటి కిషన్, లక్ష్మాజిపల్లి గ్రామ సర్పంచ్ ముష్కి కుమారస్వామి, ఆర్య రమేష్ రెడ్డి, ధార రమేష్, జక్కు కుమారస్వామి, కీటిక తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బావిలో పడి వృద్ధుడు మృతి



కరీంనగర్/ఇల్లందకుంట/అక్టోబర్ 31/అక్షరం న్యూస్: మండలంలోని శ్రీరాములపల్లిలో విషాద ఘటన చోటుచేసుకుంది. ఇంటి ఆవరణలో ఉన్న బావిలో ప్రమాదవశాత్తు పడి ఓ వృద్ధుడు మృతి చెందాడు. ఎస్సై క్రాంతి కుమార్ తెలిపిన వివరాల ప్రకారం శ్రీరాములపల్లికి చెందిన బోగ వీరస్వామి (83) వృద్ధాప్యం, కంటిచూపు మందగించడంతో శుక్రవారం (అక్టోబర్ 30) సాయంత్రం సుమారు 4:30 గంటల సమయంలో తన ఇంటి ఆవరణలోని బావిలో ప్రమాదవశాత్తు పడిపోయాడు. ఈ ఘటనలో ఆయన మృతి చెందాడు.మృతుడి కుమారుడు బోగ సూర్యప్రకాష్ ఇచ్చిన వివరాల మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తలిపారు.

గోపన్‌పల్లి వీకర్ సెక్షన్‌లో చంద్రన టెక్స్‌టైల్స్ ప్రారంభించిన రాగం హరి శంకర్ యాదవ్



నల్లగండ్ల డివిజన్ అక్షరం ప్రతినిధి: నల్లగండ్ల డివిజన్‌లోని గోపన్‌పల్లి వీకర్ సెక్షన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన చంద్రన టెక్స్‌టైల్స్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి నల్లగండ్ల డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాగం హరి శంకర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా రాగం హరి శంకర్ యాదవ్ షాపు యజమాని రమేష్‌తో కలిసి రిబ్బన్ కట్ చేసి చంద్రన టెక్స్‌టైల్స్‌ను ప్రారంభించారు. అనంతరం షాపు యజమాని రమేష్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వ్యాపారం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాణి, రాజు ముదిరాజ్, జగదీష్, యాదయ్య, నర్సింహా, రాము, శ్రీకాంత్, అప్పర్, దర్శన్, రాజు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

గుల్షన్ నగర్ బస్తీలో డ్రైనేజీ సమస్యలు.

- స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు...
- అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఆంజనేయులు సాగర్



శేరిలింగంపల్లి అక్షరం ప్రతినిధి: అంజయ్యనగర్ డివిజన్ గుల్షన్ నగర్ బస్తీలో గత రెండు సంవత్సరాలుగా కొనసాగుతున్న డ్రైనేజీ సమస్యతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలనే ఉద్దేశంతో పలుమార్లు హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, స్పందించిన అధికారులు నూతన డ్రైనేజీ పైప్‌లైన్ ఏర్పాటు పనులను ప్రారంభించడం జరిగింది.ఈ పనులను అంజయ్య నగర్ డివిజన్ నాయకులు ఆంజనేయులు సాగర్, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్ డీజీఎం నరేందర్ రెడ్డి తో కలిసి దగ్గరుండి పర్యవేక్షించారు.గత రెండు సంవత్సరాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య పరిష్కారానికి పనులు ప్రారంభించినందుకు శేర్లింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ కి, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్ డీజీఎం నరేందర్ రెడ్డి కి, మేనేజర్ విక్రమ్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన ఆంజనేయులు సాగర్.ఈ కార్యక్రమంలో నాయకులు రవీందర్ రెడ్డి, రోహిత్ సాగర్ తో పాటు పలువురు నాయకులు కాలనీవాసులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మీ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: పాలకుర్తి మండలంలోని రైతు వేదికలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పాల్గొని కళ్యాణ లక్ష్మీ పథకం కింద అర్హులైన 18 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు.

గుల్షన్ నగర్ బస్తీలో డ్రైనేజీ సమస్యలు

- స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు...
- అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఆంజనేయులు సాగర్



శేరిలింగంవల్లి ప్రతినిధి: అంజయ్య నగర్ డివిజన్ గుల్షన్ నగర్ బస్తీలో గత రెండు సంవత్సరాలు గా కొన సాగుతున్న డ్రైనేజీ సమస్య తో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలనే ఉద్దేశంతో పలుమార్లు హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, స్పందించిన అధికారులు నూతన డ్రైనేజీ పైప్‌లైన్ ఏర్పాటు పనులను ప్రారంభించడం జరిగింది. ఈ పనులను అంజయ్య నగర్ డివిజన్ నాయకులు ఆంజనేయులు సాగర్, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్ డీజీఎం నరేందర్ రెడ్డి తో కలిసి దగ్గరుండి పర్యవేక్షించారు. గత రెండు సంవత్సరాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య పరిష్కారానికి పనులు ప్రారంభించినందుకు శేర్లింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ కి, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్ డీజీఎం నరేందర్ రెడ్డి కి, మేనేజర్ విక్రమ్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన ఆంజనేయులు సాగర్. ఈ కార్యక్రమంలో నాయకులు రవీందర్ రెడ్డి, రోహిత్ సాగర్ తో పాటు పలువురు నాయకులు కాలనీవాసులు పాల్గొన్నా

ఓటర్ల జాబితా నుంచి తొలగించిన ఓట్లను పునరుద్ధరించాలి

● ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను బర్తరఫ్ చేయాలి: ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రీతం

జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

: ఓటర్ల జాబితా ప్రత్యేక విస్తృత సవరణ (సర్) ప్రక్రియను రద్దు చేసి, గతంలో అమలులో ఉన్న పద్ధతినే కొనసాగించాలని ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుల్ల ప్రీతం డిమాండ్ చేశారు. అర్హులైన ఓటర్ల పేర్లను అక్రమంగా తొలగించినట్లయితే వాటిని తక్షణమే పునరుద్ధరించాలని, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని కోరారు.గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని అంబేద్కర్ సర్కిల్‌లో శనివారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ కేంద్ర ప్రభుత్వానికి, ఎన్నికల కమిషన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ప్రీతం మాట్లాడుతూ గత లోక్‌సభ ఎన్నికల్లో 400 స్థానాలు సాధిస్తామని ప్రకటించిన బీజేపీ 240 స్థానాలకే పరిమితం కావడంతో ప్రజాస్వామ్య పద్ధతుల్లో గెలవలేమనే ఉద్దేశంతోనే ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను తీసుకొచ్చిందని విమర్శించారు. 2025 ఫిబ్రవరిలో వార్షిక ఓటర్ల జాబితా ప్రకటించిన ఆరు నెలల్లోనే మరోసారి ప్రత్యేక సవరణ చేపట్టాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. ఈఆర్వోలకు క్షేత్రస్థాయిలో ఉండాల్సిన అధికారాలను ఎన్నికల సంఘం నెట్ సాఫ్ట్‌వేర్ ద్వారా తన ఆధీనంలోకి తీసుకుందని ఆరోపించారు. ఈ ప్రక్రియ ద్వారా కోట్లాది మంది అర్హులైన పౌరులు ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.రాజ్యాంగంలోని 14వ అధికరణం కల్పించిన సమానత్వపు హక్కు, 326వ అధికరణం నిర్దేశించిన వయోజన ఓటు హక్కుకు విరుద్ధంగా ఓటర్ల తొలగింపులు ఉండకూడదన్నారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో సామాన్య పౌరుడి భాగస్వామ్యానికి ప్రధాన ఆధారమని



పేర్కొన్నారు. ఓటు హక్కును కోల్పోయేలా చేసే ఏకపక్ష చర్యలు రాజ్యాంగ స్ఫూర్తికే విరుద్ధమని అన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సర్ ప్రక్రియను రద్దు చేసి, తొలగించిన ఓట్లను పునరుద్ధరించే వరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు తడిగొప్పుల అనూప్ సాయి, అభిషేక్, జంగాపల్లి వరుణ్, శివాజీ, దుర్గ, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

విజిలెన్స్ వారోత్సవంతో పారదర్శకత, జవాబుదారీతనంపై పునరంకితం

● ఎన్టీపీసీ రామగుండం, తెలంగాణలో ముగిసిన విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు

జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : ఎన్టీపీసీ రామగుండం, తెలంగాణ ప్రాజెక్టుల ఆధ్వర్యంలో నిర్వహించిన విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు 2026 ముగింపు కార్యక్రమం శనివారం నిర్వహించారు. సంస్థలో నిజాయితీ, పారదర్శకత, జవాబుదారీతనం, నైతిక విలువలను మరింత బలోపేతం చేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ముఖ్య అతిథిగా ఎన్టీపీసీ రామగుండం, తెలంగాణ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ప్రాజెక్టు హెడ్ ఫైజ్ తయ్యబ్ పాల్గొనగా, తెలంగాణ ప్రాజెక్టు సీజీఎం ముకుల్ రాయ్‌తో పాటు పలువురు జనరల్ మేనేజర్లు, విభాగాధిపతులు, అదనపు జనరల్ మేనేజర్లు హాజరయ్యారు. తొలుత ముఖ్య అతిథికి స్వాగతం పలికిన అనంతరం ఎన్టీపీసీ గీతాలాపన, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది. విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా వారం రోజుల పాటు నిర్వహించిన వివిధ కార్యక్రమాలు, అవగాహన చర్యలపై ప్రత్యేక ప్రజెంటేషన్ ఇచ్చారు. నైతిక విలువలు, అవినీతి నిరోధక చర్యలపై ప్రజల్లో, ఉద్యోగుల్లో చైతన్యం కల్పించేందుకు రూపొందించిన లఘుచిత్రాలు, అవగాహన గీతాలు, ప్రచార వీడియోలను ప్రదర్శించారు.



ఈ సందర్భంగా ఫైజ్ తయ్యబ్ మాట్లాడుతూ సంస్థలోని ప్రతి విభాగంలో నిజాయితీ, పార దర్శకత, జవాబు దారీతనాన్ని పాటించాలని సూచించారు. ఉద్యోగులందరూ నైతిక విలువలకు కట్టుబడి పనిచేస్తూ, విశ్వాసం, సుపరిపాలనతో కూడిన కార్యసంస్కృతిని నిర్మించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు. కృతజ్ఞతలు తెలిపే కార్యక్రమం అనంతరం జాతీయ గీతాలాపనతో ముగింపు వేడుకలు పూర్తయ్యాయి.సంపదకు సత్ప్రవర్తనే పునాది (ప్రోబిటీ ఫర్ ప్రాస్పెరిటీ) అనే నినాద స్ఫూర్తితో సంస్థలో నైతికత, నిజాయితీ, పారదర్శకతను పెంపొందించేందుకు ఎన్టీపీసీ నిరంతరం కృషి చేస్తుందని ఈ కార్యక్రమం ద్వారా పునరుద్ఘాటించారు.


ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జయంతి



రామగిరి (పెద్దపల్లి జిల్లా) అక్టోబర్ 31 అక్షరం న్యూస్:

సర్దార్ వల్లభాయ్ పటేల్ ను ఉక్కు మనిషి అని అందరూ అంటారని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ అన్నారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జయంతి సందర్భంగా శనివారం జిఎం కార్యాలయం ఆవరణలో "జాతీయ ఐక్యతా దినోత్సవం" కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ హాజరై సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్ర పటానికి పూలమాల వేసి స్మరించు కున్నారు. అనంతరం అధికారులు, సిబ్బంది ఐక్యతా ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర్యం అనంతరం నెహ్రూ మంత్రివర్గంలో హోం శాఖ మంత్రిగా, ఉప ప్రధానిగా విశిష్ట సేవలు అందించిన ఉక్కుమనిషి అని, స్వాతంత్ర్యం వచ్చిన తొలినాలలో ఉన్న సంస్థానాలను ఆయన ఓర్పు, నేర్పుతో, పట్టుదలతో అన్ని సంస్థానాలను విలీనం చేసి సంపూర్ణ భారతదేశాన్ని నిర్మించి, హైదరాబాద్ సంస్థానాన్ని కూడా భారత్ లో ఆపరేషన్ పోలో ద్వారా విలీనం చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ అని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ఎస్వోటుజిఎంలు బండి సత్య నారాయణ, యం.రామ్మోహన్, విభాగాధిపతులు బి.టి.మురళీ కృష్ణ, యం డి.ఆసిఫ్, తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రన టెక్స్‌టైల్స్ ప్రారంభించిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాగం హరి శంకర్ యాదవ్



శేరిలింగంపల్లి డివిజన్ ప్రతినిధి: నల్లగండ్ల డివిజన్‌లోని గోపన్‌పల్లి వీకర్ సెక్షన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన చంద్రన టెక్స్‌టైల్స్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి నల్లగండ్ల డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాగం హరి శంకర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాగం హరి శంకర్ యాదవ్ షాపు యజమాని రమేష్‌తో కలిసి రిబ్బన్ కట్ చేసి చంద్రన టెక్స్‌టైల్స్‌ను ప్రారంభించారు. అనంతరం షాపు యజమాని రమేష్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వ్యాపారం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాణి, రాజు ముదిరాజ్, జగదీష్, యాదయ్య, నర్సింహ, రాము, శ్రీకాంత్, అప్పర్, దర్శన్, రాజు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో చిన్నారుల ఆప్యాయ పలకరింపు.. పెద్దల ముఖాల్లో ఆనందం!



మద్దూర్ / అక్టోబర్ 31 (అక్షరం న్యూస్ – కామారెడ్డి)

చిన్నారుల చిరునవ్వులు.. పెద్దల ముఖాల్లో ఆనందాన్ని నింపాయి. చిన్నారి విరియాంక్ వర్షల్ తన తోటి విద్యార్థులతో కలిసి సిద్దిపేట జిల్లాలోని ఆనంద నిలయం (వృద్ధాశ్రమం)ను సందర్శించారు.ఈ సందర్భంగా వృద్ధులను ఆప్యాయంగా పలకరిస్తూ వారితో కొంత సమయం గడిపారు. ప్రేమ, ఆప్యాయతలను పంచుకుంటూ వారితో ఆనందంగా ముచ్చటించారు. చిన్నారుల రాకతో వృద్ధాశ్రమంలో సంతోషకరమైన వాతావరణం నెలకొంది.వృద్ధులతో సమయం గడపడం ద్వారా వారి అనుభవాలను తెలుసుకునే అవకాశం చిన్నారులకు లభించింది. వృద్ధులను గౌరవించడం, ఆదరించడం, ఆప్యాయతను పంచుకోవడం వంటి మంచి విలువలను ఈ సందర్శన తెలియజేసింది.చిన్న వయసులోనే సేవాభావం, మానవత్వం, పెద్దల పట్ల గౌరవం చూపించిన చిన్నారి విరియాంక్ వర్షల్ మరియు తోటి విద్యార్థుల ప్రయత్నం పలువురికి ఆదర్శంగా నిలుస్తోంది.ప్రేమను పంచితే ఆనందం రెట్టింపవుతుంది.. పెద్దల ఆశీర్వాదాలే చిన్నారులకు గొప్ప సంపద అని తెలిపారు.

మద్నూర్ తహసీల్ కార్యాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

● జాతీయ ఐక్యతకు ప్రతీక సర్దార్ వల్లభాయ్ పటేల్



మద్నూర్ / అక్టోబర్ 31 (అక్షరం న్యూస్ -- కామారెడ్డి):

మద్నూర్ మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో భారతదేశ ఉక్కు మనిషి, స్వాతంత్ర్య సమరయోధుడు, భారత తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను తహసీల్దార్ ముజీబ్ ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సిబ్బందికి సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవిత చరిత్ర, దేశానికి ఆయన చేసిన సేవలను వివరించారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో దేశంలో అనేక సంస్థానాలు ఉండగా, వాటన్నింటినీ భారత యూనియన్‌లో విలీనం చేయడంలో పటేల్ కీలక పాత్ర పోషించారు. ఆయన దృఢమైన నాయకత్వం, పట్టుదల, దూరదృష్టితో దేశ సమైక్యతకు బలమైన పునాది వేశారు. అందుకే ఆయనను భారతదేశ ఉక్కు మనిషి (ఐరన్ మ్యాన్ ఆఫ్ ఇండియా)గా గౌరవిస్తారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ 1875 అక్టోబర్ 31న గుజరాత్‌లోని నడియాద్‌లో జన్మించారు. న్యాయవాదిగా జీవితాన్ని ప్రారంభించి, మహాత్మా గాంధీ ప్రభావంతో స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. బార్డోలీ సత్యాగ్రహంలో రైతుల హక్కుల కోసం పోరాడి ప్రజల మన్ననలు పొందారు. ఆయన నాయకత్వ ప్రతిభకు గుర్తింపుగా ప్రజలు 'సర్దార్' అనే బిరుదుతో గౌరవించారు.స్వాతంత్ర్యం అనంతరం భారత తొలి ఉప ప్రధానిగా, హోంమంత్రిగా బాధ్యతలు నిర్వహించి దేశ పరిపాలన, భద్రత, ఐక్యత కోసం విశేష కృషి చేశారు. దేశ ప్రజలందరూ కులమతాలకు అతీతంగా ఐక్యంగా ఉండాలని ఆయన ఆశయమని ఈ సందర్భంగా గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ముజీబ్‌తో, నాయబ్ తహసీల్దార్లు ఖలేద్, శివ రామ కృష్ణ, ఆర్. ఐ. మురళి, తదితరులు సిబ్బంది పాల్గొని సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు ఘనంగా నివాళులర్పించారు.

జమ్మికుంటలో చాగంటి కోటేశ్వరరావు ఆధ్యాత్మిక ప్రవచనాలకు భారీ ఏర్పాట్లు

● అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు



కరీంనగర్ /జమ్మికుంట/ అక్టోబర్ 31/అక్షరం న్యూస్:

జమ్మికుంట స్థానిక బొమ్మలగుడి ఆవరణలో నవంబర్ 2వ తేదీ సోమవారం సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు బ్రహ్మశ్రీ డాక్టర్ చాగంటి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి జమ్మికుంట పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాలు, ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ (దిలీప్), 30 వార్డు కౌన్సిలర్ చందా రాజు, అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు కోరారు.ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో భారీ గేట్ల ఏర్పాటు సహా ప్రత్యేక ఏర్పాట్లు చేపడుతున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు. కార్యక్రమానికి హాజరయ్యే భక్తుల వాహనాల పార్కింగ్ కోసం జమ్మికుంట గవర్నమెంట్ డిగ్రీ కళాశాల మైదానంలో ప్రత్యేక పార్కింగ్ స్థలాన్ని కేటాయించారు.

అదేవిధంగా ప్రవచన కార్యక్రమానికి హాజరయ్యే భక్తులందరూ ముందుగానే కార్యక్రమ ప్రాంగణానికి చేరుకోవాలని, తమకు కేటాయించిన సీట్లలోనే కూర్చొని క్రమశిక్షణ పాటించాలని అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. ప్రవచన కార్యక్రమం ప్రారంభమైన తర్వాత ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రతి ఒక్కరూ నిర్వాహకులకు సహకరించాలని కోరారు. ప్రశాంత వాతావరణంలో ఆధ్యాత్మిక ప్రవచనాలను ఆస్వాదిస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భక్తులకు పిలుపునిచ్చారు.

ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం

● సర్పంచ్ శాంత బాయి ఈరన్న

మద్నూర్ / అక్టోబర్ 31 (అక్షరం న్యూస్ -- కామారెడ్డి):

నిరుపేదల సొంతింటి కలను నిజం చేసేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో ఉపయోగకరంగా ఉందని పెద్ద తడుగుర్ గ్రామ సర్పంచ్ శాంతాబాయి ఈరన్న తెలిపారు. గ్రామంలో ఇళ్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల ద్వారా సొంత ఇల్లు నిర్మించుకునే అవకాశం కల్పించబడుతోందని పేర్కొన్నారు.

పేదల సొంతింటి కలకు సాకారం

జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు కృషితో గ్రామంలోని అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లబ్ధి చేకూరుతోందని సర్పంచ్ తెలిపారు. లబ్ధిదారులు తమకు మంజూరైన ఇళ్లను సంతోషంగా నిర్మించుకుంటూ సొంతింటి కలను సాకారం చేసుకుంటున్నారని పేర్కొన్నారు.

ప్రజా సంక్షేమానికి ప్రభుత్వ పథకాలు



కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డులు, ప్రతి నెల 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని శాంతాబాయి ఈరన్న వివరించారు. ఈ పథకాల ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు ప్రయోజనం కలుగుతోందని తెలిపారు.

గ్రామపంచాయతీ ద్వారా లబ్ధిదారులకు సేవలు

పెద్ద తడుగుర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపడుతున్న లబ్ధిదారులకు గ్రామపంచాయతీ ద్వారా అవసరమైన సేవలు, సహాయ సహకారాలు అందిస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామ ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా తాను అందుబాటులో ఉంటానని, ప్రతి ఒక్కరికీ అండగా నిలిచి సేవలు అందిస్తానని భరోసా కల్పిస్తున్నారు.

సర్పంచ్ సేవలపై గ్రామస్థుల హర్షం

గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేసుకుంటున్న లబ్ధిదారులకు సర్పంచ్ నిరంతరం అందుబాటులో ఉంటూ సహకారం అందించడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, వారికి అండగా నిలుస్తూ గ్రామాభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమని స్థానికులు పేర్కొంటున్నారు.

మద్నూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు బ్యాగులు, షూల పంపిణీ



మద్నూర్ / అక్టోబర్ 31 (అక్షరం న్యూస్ -- కామారెడ్డి):

మద్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా ఉచితంగా అందిస్తున్న బ్యాగులు, షూలను ప్రిన్సిపాల్ పాండురంగ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పాండురంగ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, వారిలో పోటీతత్వ లక్షణాలను పెంపొందించే విధంగా ప్రణాళికాబద్ధంగా బోధన కొనసాగిస్తున్నట్లు తెలిపారు.విద్యార్థులకు పాఠ్యాంశాలపై పూర్తి అవగాహన కల్పిస్తూ, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగేలా లెక్చరర్ల బృందం నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు . విద్యార్థులకు బోధించేందుకు లెక్చరర్ల బృందం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నారని , విద్యార్థులు కూడా ప్రతిరోజూ కళాశాలకు హాజరై క్రమం తప్పకుండా చదువుకోవాలని సూచించారు.క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తూ, విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేయడమే కళాశాల లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వం విద్యార్థుల విద్యాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఉచితంగా బ్యాగులు, షూలు పంపిణీ చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకుని చదువులో రాణించి, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ప్రిన్సిపాల్ పాండురంగ్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ పాండురంగ్, లెక్చరర్లు గంగాధర్, సంపత్, ఖయ్యూమ్, విశ్వజిత్, మల్లేశం, బాడీ శ్రీను, ధనంజయ్,సంజయ్, రాజ్ కుమార్, నిఖిత, కళశాల బృందం సభ్యులు పాల్గొన్నారు.

చలో ఢిల్లీ కార్యక్రమానికి రామగుండం కాంగ్రెస్ శ్రేణుల తరలింపు

● ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, మనాలి రాజ్ ఠాకూర్ ఆధ్వర్యంలో ఢిల్లీకి బయలుదేరిన నాయకులు, కార్యకర్తలు



జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 31 పెద్దపల్లి అక్షరం న్యూస్ : కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు నవంబర్ 1న దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించనున్న చలో ఢిల్లీ కార్యక్రమంలో పాల్గొనేందుకు రామగుండం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఢిల్లీకి బయలుదేరారు.ఈ కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్, ఆయన సతీమణి మనాలి రాజ్ ఠాకూర్ పాల్గొంటున్నారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమానికి తరలివెళ్లారు.ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ, ప్రజల హక్కుల సాధన, ప్రజా సమస్యలను దేశ రాజధానిలో వినిపించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఈ కార్యక్రమానికి పిలుపునిచ్చింది. పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపును పురస్కరించుకుని రామగుండం నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు కార్యక్రమంలో భాగస్వాములయ్యేందుకు బయలుదేరాయి.

కస్తూరిబా పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 31 పెద్దపల్లి జిల్లా ఆ క్షణం న్యూస్ : పుట్నూర్ లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని శనివారం రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు, విద్యార్థినులకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలను పరిశీలించారు.అనంతరం విద్యార్థినులతో నేరుగా మాట్లాడి వారి చదువులు, పాఠశాలలో అందుతున్న సౌకర్యాలు, ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం విద్యార్థినులకు అందిస్తున్న బ్రేక్‌ఫాస్ట్ సౌకర్యం గురించి కూడా అడిగి తెలుసుకుని, అల్పాహారం నాణ్యత, సమయపాలనపై విద్యార్థినుల అభిప్రాయాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థినులు తమకు కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్ సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్యేను కోరారు. విద్యార్థినుల అభ్యర్థనపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే, అవసరమైన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అలాగే విద్యార్థినుల రవాణా ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని బస్సు సౌకర్యం కూడా కల్పిస్తానని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడమే లక్ష్యమని, వారి భవిష్యత్తుకు అవసరమైన అన్ని విధాలా సహకారం అందిస్తానని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పేర్కొన్నారు.

పౌర హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

● తహసిల్దార్ : ప్రేమ్ కుమార్.

● లక్ష్మాపూర్ గ్రామంలో సివిల్ రైట్స్ డే కార్యక్రమం.



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/అక్టోబర్ 31/అక్షరం న్యూస్: సమాజంలో కుల, మత, వర్గ భేదాలు లేకుండా ప్రతి ఒ క్కరికీ రాజ్యాంగం కల్పించిన హక్కులు సమానంగా అం దాలని, పౌర హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చే యాలని ఎల్లారెడ్డి తహసిల్దార్ ప్రేమ్ కుమార్ సూచించా రు.సివిల్ రైట్స్ డే సందర్భంగా శనివారం మండల కేం ద్రంలోని లక్ష్మాపూర్ గ్రామంలో ప్రత్యేక అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పౌరుల హక్కులు, రాజ్యాంగం కల్పించిన సమానత్వపు హక్కు, సామాజిక న్యాయం, అంటరానితనం నిర్మూలన, కుల వివక్షకు వ్యతిరేకంగా ఉన్న చట్టాలపై గ్రామస్థులకు అవ గాహన కల్పించారు. అనంతరం ఏఎస్ఐ దేవాగౌడ్ మా ట్లాడుతూ.. ప్రతి పౌరుడికి రాజ్యాంగం సమాన హక్కు లు, గౌరవంగా జీవించే స్వేచ్ఛను కల్పించిందని తెలిపా రు. కులం, మతం, ప్రాంతం, ఆర్థిక స్థితిగతుల ఆధారం గా ఎలాంటి వివక్ష చూపకూడదని పేర్కొన్నారు. అంట రానితనం పాటించడం చట్టరీత్యా నేరమని, ప్రతి ఒక్కరి నీ సమానంగా గౌరవించాలని సూచించారు.అలాగే పౌర హక్కులకు భంగం కలిగించే సంఘటనలు చోటుచేసుకు న్నప్పుడు బాధితులు భయపడకుండా సంబంధిత అధి కారులను ఆశ్రయించాలని తెలిపారు. రాజ్యాంగం క ల్పించిన హక్కులతో పాటు ప్రతి పౌరుడు తన బాధ్యత లను కూడా తెలుసుకోవాలని, గ్రామాల్లో సామాజిక స మానత్వం, సోదరభావం, ఐక్యతను పెంపొందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్, ఏ ఎస్ ఏఎస్ఐ, సంబంధిత అధికారులు, గ్రామస్థులు తదితరు లు పాల్గొన్నారు.

దేశ ఐక్యత, సమగ్రత పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

● ఆర్ డి ఓ : ఆర్. ప్రభాకర్



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/అక్టోబర్31/అక్షరం న్యూస్: దేశ సమైక్యత, సమగ్రత, భద్రతను కాపాడటం ప్రతి పౌ రుడి బాధ్యత అని ఎల్లారెడ్డి ఆర్డీఓ పేర్కొన్నారు. భారత దేశాన్ని ఏకతాటిపైకి తీసుకురావడంలో సర్దార్ వల్లభా య్ పటేల్ చేసిన కృషి చిరస్మరణీయమని, ఆయన ఆశ యాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు.స ర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని శ నివారం ఎల్లారెడ్డి ఆర్డీఓ కార్యాలయంలో రాష్ట్రీయ ఏక్తా దివస్ (జాతీయ సమైక్యతా దినోత్సవం)నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ అధికారులు,సిబ్బందితోజాతీయ సమైక్యతా ప్రతిజ్ఞ చేయించారు. దేశ ఐక్యత, సమగ్రత, భద్రతను కాపాడటంతో పాటు జాతీయ సమైక్యతను మరింత బలోపేతం చేసేందుకు అంకితభావంతో పనిచే స్తామని ప్రతిజ్ఞ చేశారు.అనంతరం ఆర్డీఓమాట్లాడుతూ స్వాతంత్ర్యం అనంతరం దేశంలోని సంస్థానాలను విలీ నం చేసి భారతదేశ సమైక్యతకు బలమైన పునాది వేసి న ఘనత సర్దార్ వల్లభాయ్ పటేల్‌కే దక్కుతుందని పే ర్కొన్నారు. ఆయన దూరదృష్టి, పట్టుదల, నాయకత్వ లక్షణాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శమని తెలిపారు. కుల, మ త, ప్రాంతీయ భేదాలకు అతీతంగా ఐక్యతా భావంతో ముందుకు సాగినప్పుడే దేశాభివృద్ధి సాధ్యమవుతుంద ని అన్నారు.ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు తమ వి ధులను బాధ్యతాయుతంగా నిర్వర్తిస్తూ ప్రజాసేవలో అంకితభావంతో పనిచేయాలని, దేశ ఐక్యత, సమగ్రత పరిరక్షణలో భాగస్వాములు కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్లు, సూపరింటెండెం ట్లు, ఆర్డీఓ కార్యాలయ సిబ్బంది, సంబంధిత శాఖ అధి కారులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

● సమ్మె చేస్తున్న ఆరోగ్య సిబ్బందికి సంపూర్ణ మద్దతు తెలిపిన

● చొప్పదండి తాజా మాజీ ఎంపీపీ చిలుక రవీందర్



చొప్పదండి/ కరీంనగర్, అక్టోబర్ 30 (అక్షరం న్యూస్)

జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్ఎచ్ఎమ్) ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన సమ్మెకు చొప్పదండి తాజా మాజీ ఎంపీపీ చిలుక రవీందర్ సంపూర్ణ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా చిలుక రవీందర్ మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజారోగ్య పరిరక్షణ, తల్లీబిడ్డల సంరక్షణ, వ్యాధుల నివారణ, ప్రభుత్వ ఆరోగ్య పథకాల అమలులో ఉద్యోగులు అందిస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు.ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు నిరంతరం శ్రమిస్తున్న ఎన్ఎచ్ఎమ్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం గుర్తించి, వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఉద్యోగ భద్రత, వేతనాలు, సర్వీసు సంబంధిత సమస్యలు తదితర అంశాలపై ఉద్యోగులు చేస్తున్న డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించాలని సూచించారు.ప్రజల ప్రాణాలను కాపాడే ఆరోగ్య సిబ్బందికి న్యాయం చేయడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మెకు దిగాల్సిన పరిస్థితి రాకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోవాలని, ప్రస్తుతం సమ్మె చేస్తున్న ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో చర్చలు జరిపి సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరించాలని కోరారు.ఆరోగ్య సిబ్బంది సంక్షేమం, ప్రజారోగ్య వ్యవస్థ బలోపేతం రెండూ పరస్పరం ముడిపడి ఉన్నాయని ఆయన అన్నారు. ఉద్యోగులకు తగిన గుర్తింపు, గౌరవం, భద్రత కల్పించినప్పుడే వారు మరింత ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందించగలుగుతారని తెలిపారు.ప్రభుత్వం ఎన్ఎచ్ఎమ్ ఉద్యోగుల సమస్యలపై సానుకూలంగా స్పందించి, వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఎన్ఎచ్ఎమ్ ఉద్యోగుల న్యాయమైన పోరాటానికి తన సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.

ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి

● ఘన నివాళి అర్పించిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి



చొప్పదండి / కరీంనగర్, అక్టోబర్ 31 (అక్షరం న్యూస్)

భారతదేశ కీర్తి పతాకాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఎగురవేసిన అపర పరాక్రమశాలి, దేశ తొలి మహిళా ప్రధానమంత్రి ఉక్కు మహిళ స్వర్గీయ ఇందిరా గాంధీ 42 వ వర్ధంతి సందర్భంగా చొప్పదండి మండలం రుక్మాపూర్ గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మండల కాంగ్రెస్ అధ్యక్షులు, సింగిల్ విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరా గాంధీ గారు కేవలం ఒక నాయకురాలు మాత్రమే కాదు, భారతదేశ రూపురేఖలను మార్చిన ధీశాలి.దేశ సమగ్రత, సార్వభౌమాధికారం కోసం తన ప్రాణాలనే త్యాగం చేసిన అమరజీవి. బ్యాంకుల జాతీయీకరణ, హరిత విప్లవం, బంగ్లాదేశ్ విముక్తి పోరాటం వంటి చారిత్రాత్మక నిర్ణయాలు ఆమె పరిపాలనా దక్షతకు నిదర్శనం. గరీబీ హఠావో నినాదంతో పేదరిక నిర్మూలనకు ఆమె చేసిన కృషి దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడింది.ఆమె చూపిన ధైర్యం,దేశభక్తి నేటి తరానికి ఆదర్శం అని కొనియాడారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కర్రె ప్రేమలత శ్రీనివాస్, ఉప సర్పంచ్ కోటగిరి తిరుపతి, ఆర్నకొండ సింగిల్ విండో చైర్మన్ ఎన్నం మనోహర్, గ్రామ ప్రజలు నాయకులు,కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మంగళపల్లిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



చొప్పదండి /కరీంనగర్,అక్టోబర్ 30 (అక్షరం న్యూస్)

మండలంలోని మంగళపల్లి గ్రామంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి హాజరైన చొప్పదండి సింగిల్ విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత పదేళ్ల భారాస ప్రభుత్వంలో పేదలకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని కానీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన ప్రతి ఒక్కరికీ కార్డు అందించడంతో పాటు సన్న బియ్యంతో వారి కడుపు నింపుతున్నామన్నారు. చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కృషి, పట్టుదలతో మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు దూసుకెళ్తుందన్నారు. ఎల్ నినో ప్రభావంతో రాబోవు రోజుల్లో తీవ్రమైన కరువు ఏర్పడనుందని నీటి నిలువలు తగ్గి సాగునీటికి తాగునీటికి ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉన్నందున దాని ప్రభావాన్ని కొంతమేర తగ్గించడానికి నీటిని పొదుపుగా వాడుకోవాలని, నీటి అవసరం తక్కువగా ఉండే ఆరుతడి పంటలను సాగుచేయాలని కోరారు. అనంతరం అధికారులతో కలిసి లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మంగళపల్లి సర్పంచ్ పెద్దేల్లి శారద సురేష్, ఉప సర్పంచ్ ఏవన్ రెడ్డి, ఆర్నకొండ సింగిల్ విండో చైర్మన్ ఎన్నం మనోహర్, కొలిమికుంట సర్పంచ్ చొక్కాల తిరుపతి,మాజీ సర్పంచ్ వెల్మ తిరుపతి రెడ్డి, వార్డ్ సభ్యులు, నాయకులు నెరుమట్ల మల్లేశం, వెల్మ కృష్ణ రెడ్డి, మన్మోహన్ రెడ్డి, జైపాల్ రెడ్డి, సోమిడి శ్రీనివాస్,నల్లాల అఖిల్, బండారి రాజేష్, గ్రామ ప్రజలు నాయకులు, కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ విధులు. బాధ్యతలపై విద్యార్థులకు అవగాహన

- ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం.



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ అక్టోబర్ 31/అక్షరం న్యూస్: విద్యార్థుల్లో పోలీస్ వ్యవస్థపై అవగాహన పెంపొందించ డంతోపాటు పోలీసుల విధులు, బాధ్యతలను ప్రత్యక్షం గా తెలియజేసేందుకు ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్‌లో శని వారం జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులతో ఓపెన్ హౌ స్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ. ఎ న్ రాజు విద్యార్థులకు పోలీస్ స్టేషన్ పనితీరు, పోలీసు ల విధులు,బాధ్యతలు, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ,ఫిర్యాదుల స్వీకరణ,కేసుల నమోదు, దర్యా ప్తు ప్రక్రియ తదితర అంశాలను వివరించారు.అత్యవస ర పరిస్థితుల్లో 100 ఎమర్జెన్సీ నంబర్‌ను వినియోగించు కునే విధానం, సైబర్ నేరాల పట్ల అప్రమత్తత,మహిళలు బాలల భద్రత, ట్రాఫిక్ నిబంధనల పాటింపు వంటి అం శాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్ర మంద్వారా విద్యార్థులు పోలీస్ స్టేషన్ పనితీరును ప్ర త్య క్షంగా తెలుసుకొని పోలీస్ వ్యవస్థపై అవగాహన పెంపొందించుకున్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యా ర్థుల్లో చట్టాల పట్ల గౌరవం, సామాజిక బాధ్యతను పెం పొందించేందుకు దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, పోలీసు సిబ్బంది, వి ద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ పరామర్శ

- చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే.



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/అక్టోబర్ 31/అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి నియోజకవర్గం లింగంపేట మండల కేంద్రంలో ని పర్మల్ల గ్రామానికి చెందిన బద్ద లక్ష్మయ్య భార్య పద్మ వ్వ ఐదు రోజుల క్రితం మృతి చెందారు.ఈ విషయం తె లుసుకున్న ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ శనివారం ఆమె దినకర్మ సందర్భంగా గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం మృతు రాలి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆప్తురాలిని కోల్పో యిన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.కష్ట సమ యంలో బాధిత కుటుంబానికి అండగా నిలుస్తూ, వారి దుఃఖంలో పాలుపంచుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆ యన వెంట స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్య కర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

దేశ సమైక్యతకు ప్రతీక సర్దార్ వల్లభాయ్ పటేల్

- ఎల్లారెడ్డి మున్సిపాలిటీలో ఘనంగా జయంతివేడుకలు
- సర్దార్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళుల ర్పించిన మునిసిపల్ చైర్మన్.



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/అక్టోబర్ 31/అక్షరం న్యూస్: భారతదేశ సమైక్యత, సమగ్రత కోసం విశేష కృషి చేసిన ఉక్కు మనిషి, స్వాతంత్ర్య సమరయోధుడు,భారతతొలి ఉప ప్రధానమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు చిర స్మరణీయమని ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాం త్ అన్నారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పుర స్కరించుకొని శనివారం ఎల్లారెడ్డి మున్సిపాలిటీ కార్యా లయంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించా రు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ ప టేల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళుల ర్పించారు.ఈ సందర్భంగా ఆయన దేశ స్వాతంత్ర్య ఉ ద్యమంలో పోషించిన కీలక పాత్రను, స్వాతంత్ర్యం అనం తరం దేశంలోని సంస్థానాలను ఏకతాటిపైకి తీసుకువ చ్చి భారతదేశ ఐక్యతకు బలమైన పునాది వేసిన సేవ లను స్మరించుకున్నారు. దేశ ఐక్యత, సమగ్రత, జాతీయ సమైక్యతను కాపాడుకోవడంలో పటేల్ జీవితం ప్రతి ఒ క్కరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.దేశాభివృద్ధి, స మాజ పురోగతి కోసం ప్రతి ఒక్కరూ ఐక్యతా భావంతో ముందుకు సాగాలని, సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయా లను ఆదర్శంగా తీసుకోవాలని ఈ సందర్భంగా సూచిం చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ భా గ్యవతి, కమిషనర్ జగ్జీవన్, మేనేజర్ వాసంతి వార్డు కౌ న్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

- ప్రజల రక్షణ కోసం ప్రాణాలర్పించిన వీరులకు ఘన ని వాళి.. ఎల్లారెడ్డి లో కొవ్వొత్తుల ర్యాలీ.



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ అక్టోబర్ 31/అక్షరం న్యూస్: దేశ రక్షణ, ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయ కుండా అమరులైన పోలీస్ సిబ్బంది త్యాగాలు చిరస్మర ణీయమని ఎల్లారెడ్డి సి ఐ. రాజారెడ్డి పేర్కొన్నారు. ప్రజ ల ప్రాణాలు, ఆస్తుల రక్షణ కోసం నిరంతరం విధులు ని ర్వహిస్తూ దేశ సేవలో ప్రాణాలర్పించిన పోలీస్ అమర వీరుల సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నా రు.పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా శని వారం సాయంత్రం పట్టణంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వ హించారు. పోలీస్ స్టేషన్ నుంచి ప్రారంభమైన ర్యాలీ గాంధీ చౌక్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ కొవ్వొత్తులు వెలిగించి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. రాజారెడ్డి మాట్లాడుతూ.. విధి ని ర్వ హణలో పోలీసులు ఎన్నో సవాళ్లు, ప్రతికూల పరిస్థి తులను ఎదుర్కొంటూ ప్రజల భద్రత కోసం నిరంతరం పనిచేస్తారని తెలిపారు. సమాజంలో నేరాల నియంత్ర ణ, శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజలకు రక్షణ కల్పించడం పోలీసుల ప్రధాన బాధ్యతలని పేర్కొన్నారు. విధి నిర్వ హణలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరుల త్యాగాలు పోలీస్ శాఖకు స్ఫూర్తిదాయకమని తెలిపారు.యువత, విద్యార్థులు పోలీసుల సేవలను గుర్తించి చట్టాల పట్ల గౌ రవం కలిగి ఉండాలని, సమాజంలో శాంతియుత వాతా వరణం నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బా ధ్యతగా సహకరించాలని సూచించారు. పోలీసులకు ప్ర జలు సహకరించినప్పుడే నేరాల నియంత్రణ మరింత సమర్థవంతంగా సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి సీఐ రాజారెడ్డి, ఎస్ఐ రాజు, పో లీస్ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు, పట్టణ ప్రజలు పా ల్గొని పోలీస్ అమరవీరులకు ఘనంగా నివాళులర్పిం చారు.

అక్రమ దత్తత వ్యవహారాన్ని ఛేదించిన మానవ హక్కుల పరిరక్షణ సంస్థ..



ఖమ్మం జిల్లా చైర్మన్ పుచ్చకాయల దేవేందర్ కుమార్ చొరవతో కన్న తల్లిదండ్రులకు పాప అప్పగింత..

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 31 (అక్షరం న్యూస్) ఖమ్మం: అక్రమంగా పసికందును దత్తత తీసుకునేందుకు జరిగిన ఒప్పందాన్ని మానవ హక్కుల పరిరక్షణ సంస్థ ఖమ్మం జిల్లా బృందం అడ్డుకుంది.తిరుమలాయపాలెం మండలం కేశవపురం గ్రామానికి చెందిన బోయిన మౌనిక, భర్త యుగంధర్ దంపతులకు ఇప్పటికే ముగ్గురు కుమార్తెలు ఉండటంతో, తమ పసికందును మండలం రామాపురానికి చెందిన చిరుమర్తి త్రివేణి, భర్త ఉపేందర్ దంపతులకు దత్తత ఇచ్చేందుకు ఒప్పందం చేసుకున్నట్లు తెలిసింది.ఈ విషయం చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సిడబ్ల్యుసి) దృష్టికి రావడంతో సంబంధిత కుటుంబాలను పిలిపించి విచారణ చేపట్టారు. ఈ క్రమంలో మానవ హక్కుల పరిరక్షణ సంస్థ ఖమ్మం జిల్లా చైర్మన్ పుచ్చకాయల దేవేందర్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి సాంకా గణేష్ కుమార్, జిల్లా జాయింట్ సెక్రటరీ ముళ్లగిరి నవీన్ కుమార్, జిల్లా మహిళా కార్యదర్శి ఇమాంబి పాల్గొన్నారు.అధికారులు, సంస్థ ప్రతినిధుల సమక్షంలో దత్తత తీసుకున్న వారి వద్ద నుంచి పసికందును తిరిగి కన్న తల్లిదండ్రులకు అప్పగించారు. చట్టబద్ధమైన ప్రక్రియను అనుసరించకుండా పిల్లలను దత్తత తీసుకోవడం లేదా ఇవ్వడం చట్టపరమైన సమస్యలకు దారితీస్తుందని ఈ సందర్భంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ చట్టబద్ధమైన దత్తత విధానాలను మాత్రమే అనుసరించాలని మానవ హక్కుల పరిరక్షణ సంస్థ ప్రతినిధులు సూచించారు.

సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళనలు ఉధృతం..

నల్ల బ్యాడ్జీలతో తెలంగాణ ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయుల నిరసన..



ఖమ్మం/ సత్తుపల్లి అక్టోబర్ 31 (అక్షరం న్యూస్)

పెనుబల్లి:దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ పెనుబల్లి మండలం టేకులపల్లిలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలఉపాధ్యాయులు శుక్రవారం నిరసన చేపట్టారు. పాఠశాల విరామ సమయంలో ఉపాధ్యాయులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి విధులు నిర్వహిస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం వెంటనే సానుకూలంగా స్పందించాలని, లేనిపక్షంలో సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ప్రధానడిమాండ్లు:ఉపాధ్యాయులందరికీ పాత పెన్షన్ విధానాన్ని (ఓ పి ఎస్) వర్తింపజేయాలి. ప్రభుత్వ ఖజానా నుంచి 010 పద్దు ద్వారానే వేతనాలు చెల్లించాలి. పీజీటీలకు జూనియర్ లెక్చరర్ (జేఎల్) సమాన పే స్కేలును అమలు చేయాలి. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలను తక్షణమే విడుదల చేయాలి.సీపీఎస్ మ్యాచింగ్ గ్రాంట్‌ను వెంటనే మంజూరు చేయాలి.ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ఇతర దీర్ఘకాలిక సమస్యలను సమగ్రంగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

యస్.బి.ఐ.టి. లో ఆధునిక ముద్రణ యంత్ర ఆవిష్కరణ..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 31 (అక్షరం న్యూస్)

విద్యార్థుల సౌకర్యార్థం కళాశాల ఆవరణలో ఆధునిక ముద్రణా యంత్రాన్ని ఆవిష్కరించినట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. శనివారం కళాశాల ప్రాంగణంలో యంత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న కృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల తమ రోజువారీ విధ్యాభ్యాసంలో బాగంగా నోట్‌బుక్స్, టెక్స్‌బుక్స్, హాల్‌టికెట్స్ తదితర విషయాలలో ముద్రణా ప్రాముఖ్యతను గమనించి కళాశాల ఆవరణలోనే ఆధునిక యంత్రాన్ని అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవలసిందిగా సూచించారు. క్లౌడ్ కంప్యూటింగ్ వంటి ఆధునిక టెక్నాలజీ ద్వారా నిర్వహించబడే "ఎర్లి ప్రింట్స్" అనే యంత్రాన్ని కళాశాల ఆవరణలో అందుబాటులోకి తెచ్చినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా"జి. ధాత్రి తెలిపారు. ప్రింట్ కావలసిన విద్యార్థులు క్యు.ఆర్. కోడ్ ను స్కాన్ చేసి డాక్యుమెంట్‌ను అప్‌లోడ్ చేయగా వివిధ సెట్టింగ్స్‌కు అనుగుణంగా ప్రింట్‌ను అందిస్తుందని కళాశాల వైస్ ఛైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు. కళాశాల విద్యార్థుల నిత్యఅవసరాలలో బాగంగా వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఈ వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా"జి. రాజ్‌కుమార్ తెలిపారు. ప్రింట్‌లకు విద్యార్థులు ఇతర వ్యక్తులపై ఆధారపడకుండా కళాశాల ఆవరణలోనే ముద్రణా యంత్రాన్ని ఏర్పాటుచేసినట్లు తెలిపారు. కేవలం విద్యకు సంబందించినవే కాకుండా వ్యక్తిగత విషయాల గోప్యతలో ఆధార్‌కార్డ్, బ్యాంక్ అకౌంట్ వివరాలు, పాన్‌కార్డ్ వంటివి ఇతరుల చేతిలోకి వెళ్ళకుండా ఈ యంత్రం ఉపయోగపడుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా" ఎ.వి.వి. శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బాలకోటికి నివాళులర్పించిన పగడాల లచ్చిరెడ్డి..



ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 31 (అక్షరం న్యూస్)

తల్లాడ మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన యల్లంకి బాలకోటి ఇటీవల మృతి చెందారు. శనివారం ఆయన దశదినకర్మ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, వైరా మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పగడాల లచ్చిరెడ్డి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులు అర్పించిన వారిలో గ్రామ మాజీ సర్పంచ్ ఓబుల సీతారామిరెడ్డి, ఉప సర్పంచ్ బండి బాలశౌరి, గ్రామ పెద్దలు ఉన్నారు.

సీపీఎం నాయకులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు దిష్టిబొమ్మ దహనం చేయడం సరికాదు..



వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్

కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ హత్యా రాజకీయాలు చేయదు.. సంక్షేమం, అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

ఖమ్మం/వైరా టౌన్ అక్టోబర్ 31 (అక్షరం న్యూస్)నిన్న వైరాలో సీపీఎం నాయకులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు దిష్టిబొమ్మను దహనం చేయడం సబబు కాదని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ హత్యా రాజకీయాలను ప్రోత్సహించదని, ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తుందని స్పష్టం చేశారు. ప్రజలకు మేలు చేసే విధంగా పాలన అందించడం కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతమని పేర్కొన్నారు.భట్టి విక్రమార్క మల్లు ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడని, ఆయనపై సీపీఎం నాయకులు అనుచితంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదని అన్నారు. రాజకీయాల్లో విమర్శలు సహజమని, అయితే వ్యక్తిగతంగా దిష్టిబొమ్మలు దహనం చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు.

మధిర నియోజకవర్గంలో గడపగడపకు వెళ్లి ప్రజలను అడిగితే భట్టి విక్రమార్క మల్లు ప్రజలకు చేసిన సేవలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రతి ఒక్కరూ వివరిస్తారని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అన్నారు.ప్రజా సంక్షేమం, అభివృద్ధి, పేదల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్న భట్టి విక్రమార్క మల్లు పై అనవసర రాజకీయాలు చేయడం మానుకోవాలని సీపీఎం నాయకులకు ఎమ్మెల్యే సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తుందని, ప్రజల మద్దతుతో మరింత అభివృద్ధి సాధిస్తామని ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ స్పష్టం చేశారు.

సిసి రోడ్డు ను పరిశీలించిన వైరా మున్సిపాలిటీ చైర్మన్ కాపా చంద్రకళ మురళీకృష్ణ



ఖమ్మం/వైరా టౌన్ అక్టోబర్ 31 (అక్షరం న్యూస్)

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో నిర్మాణంలో ఉన్న సీసీ రోడ్డును మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో 17వ వార్డు కౌన్సిలర్ బత్తుల సుమతి , ఏఈ శ్రీమణ్య , కాంగ్రెస్ నాయకులు బత్తుల ఏడుకొండలు , గోరంట్ల పిచ్చారావు ,తిరుపతి దాసు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/(అక్షరం న్యూస్)అక్టోబరు 31: దివ్యాంగుల పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించడంతో పాటు పెన్షన్ల పెంపుపై ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టబడి ఉండాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి కుమార్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం జరిగిన దివ్యాంగుల సమావేశానికి సంఘం మండల అధ్యక్షుడు గడ్డం సం దీప్ అధ్యక్షత వహించగా, కుమార్ హాజరై మాట్లాడారు. ఎన్నికల సమయంలో దివ్యాంగులు, చేయూత పెన్షన్ దారులకు కాంగ్రెస్ ఇచ్చిన మాటకు కట్టుబడి వృద్ధులు, వింతతువులకు నెలకు రూ. 4 వేలు, దివ్యాంగులకు రూ. 6 వేలు తక్షణమే పెంచాలని, అలాగే పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వీహెచ్పీఎస్ నాయకులు చిలుక రమేష్, ద్యావర బిక్షపతి, కొత్తపల్లి చంద్రయ్య, కర్కికొండ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐని సన్మానించిన టీడీపీ నాయకులు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/(అక్షరం న్యూస్)అక్టోబరు 31: రఘునాథపల్లి నూతన ఎస్ ఐగా బాధ్యతలు చేపట్టిన మోదుగు భరత్ను టీడీపీ నాయకులు శనివారం కలిసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకుడు ఎడ్ల మల్లేష్, టీడీపీ మండల అధ్యక్షుడు బొక్క రామచంద్రయ్య, ఉమ్మగోని నర్సయ్య, ఎండి.జహంగీర్, కొంగరి నర్సింగరావు, నకిర్త సత్తయ్య, అడ్డూరి శ్రీ నివాస్, కాదునూరి మధుసూదన్, మాల మల్లేషం తదితరులు పాల్గొన్నారు.

రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించండి ..

●వ్యవసాయ అధికారి మయాన మంజు ఖాన్

ఖమ్మం/ వైరా అక్టోబర్ 31(అక్షరం న్యూస్)

వైరా మండలం విప్పలమడక గ్రామం నందు ఎలినినో ప్రభావం పై అవగాహన సదస్సు గ్రామ సర్పంచ్ మేడ హేమిమ చక్రపాణి అధ్యక్షతన ఈ కార్యక్రమం ఏర్పాటుచేసారు , ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి మయాన మంజు ఖాన్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ వరి మరియు మొక్కజొన్న కు బదులుగా ఆరుతడి పంటలైన పెసర,మినుము, జొన్న, సజ్జ, కుసుమ మొదలైన ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవాలని సూచించడం జరిగింది, నీటిని విడుదల చేయడం సాధ్యం అవ్వదు కాబట్టి నీటి లభ్యత తక్కువ ఉన్న అపరాలు మరియు కూరగాయలు సాగు చేయాలని తెలియచేశారు అదేవిధంగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఇంకా ఎవరైనా చేసుకోని వారు ఉంటే వెంటనే చేసుకోవాలని చెప్పడం జరిగింది, ఏఈఓ యశ్వంత్ వార్డు మెంబెర్స్ రైతులు తదితరులు పాల్గొన్నారు.



హత్యా రాజకీయాల సంస్కృతి ఎవరిదో ప్రజలకు తెలుసు

●సామినేని రామారావు హత్య మిస్టరీని ఛేదించిన పోలీసులకు అభినందనలు...

●మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం చంద్రశేఖర్ రెడ్డి.



ఖమ్మం/ వైరా టౌన్ అక్టోబర్ 31 (అక్షరం న్యూస్)

జిల్లాలో హత్య రాజకీయాల సంస్కృతి ఎవరితో ప్రజలకు క్షుణ్ణంగా తెలుసని కాంగ్రెస్ పార్టీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం చంద్రశేఖర్ రెడ్డి, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దాసరి దానియేలు, మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, ఆత్మ కమిటీ చైర్మన్ మట్టూరి వెంకటేశ్వరరావు, జిల్లా డాక్టర్ సెల్ అధ్యక్షులు కాపా మురళి అన్నారు. చింతకాని మండలం సిపిఎం నాయకులు సామినేని రామారావు హత్య కేసులో సిపిఎం నేతలు ఆరోపణలు ఖండిస్తున్నారు చింతకాని గ్రామాల్లో నాలుగు ఎంపీటీసీలు సర్పంచ్ ఇతర ప్రజాప్రతిని మొత్తం కాంగ్రెస్ పార్టీకి చెందిన వారే ఉన్నారన్నారు ఈ తరుణంలో సామినేని రామారావు హత్య చేయించాల్సిన అవసరం ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు లేదని తిప్పికొట్టారు.. బట్టి విక్రమార్క పై సిపిఎం నాయకులు చేస్తున్న ఆరోపణలు సత్యదూరం అన్నారు గతంలో మదన నియోజకవర్గం లో హత్యలు నిరంతరం కొట్లాటలతో రక్తం ఏరులై ప్రవహించేది అన్నారు బట్టి విక్రమార్క మల్లు మొదటిసారి ఎమ్మెల్యే అయిన తర్వాత నుంచి నాలుగు పర్యాయాలు నియోజకవర్గంలో శాంతి నెలకొంది అన్నారు నార్కోటెక్ పాలేగ్రామ్ పరీక్షల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పోలీసులకు సహకరించారు అన్నారు కానీ సిపిఎం నాయకులు మాత్రం ఇంతవరకు ఎందుకు సహకరించలేదని ప్రశ్నిస్తున్నాం..

సామినేని రామారావు హత్య వెనుక ఆర్థికపరమైన వ్యవహారాలు ఉన్నాయని చెప్తున్నారని అందువల్లే ఇప్పటివరకు పోలీసులు విచారణ చేసి కొంతమందిని అరెస్టు చేసి రిమాండ్కు పంపారని తెలిపారు ఈ విచారణ ఇంకా కొనసాగుతుందని పోలీసులు చెప్పారని తెలిపారు నిజం కలవాలంటే తమ్మినేని బృందం శాస్త్రీయ పరీక్షలకు సహకరించాలని తద్వారా అసలైన దోషాలు బయటకు వస్తారని వారు తెలిపారు రామారావు హంతకులను పట్టుకొని వారికి తగిన శిక్షణ పడేందుకు ఆయన కుటుంబానికి సరైన న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ శ్రమిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో.

మచ్చ వెంకటేశ్వరరావు (బుజ్జి), వైరా మండల సర్పంచులు నూతి వెంకటేశ్వరరావు, జవాజి అశ్విని, తడికమల్ల నాగార్జున, భూక్య బాలాజీ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ మిట్టపల్లి సతీష్ పొదిల హరినాథ్, ఎస్.కె సైదా, నర్వనేని అశోక్, ఉంద్రు శ్యాంబాబు, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, తేళ్లూరి వీరయ్య వేల్పుల భరత్, కంభంపాటి సత్యనారాయణ, శీలం శ్రీనివాస్ రెడ్డి, తాటిపూడి సోషల్ మీడియా ముస్తఫా తదితరులు పాల్గొన్నారు

ఉక్కు మహిళ ఇందిరాగాంధీకి ఘన నివాళులు

●మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వర్ధంతి



ఖమ్మం/ వైరా టౌన్ అక్టోబర్ 31(అక్షరం న్యూస్)

వైరా: భారత మాజీ ప్రధాని, ఉక్కు మహిళ, స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం చంద్రశేఖర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ల గంగారావు పాల్గొని ఇందిరాగాంధీ కి ఘన నివాళులర్పించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...

భారతదేశ తొలి మహిళా ప్రధానిగా

ఇందిరాగాంధీ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. దేశ సమగ్రత, సమైక్యతను కాపాడేందుకు ఆమె చేసిన కృషి,

పేద ప్రజల సంక్షేమం కోసం అమలు చేసిన కార్యక్రమాలు చరిత్రలో నిలిచిపోయాయని పేర్కొన్నారు.

బ్యాంకుల జాతీయీకరణ, పేదరిక నిర్మూలనకు చేపట్టిన చర్యలు దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాయని తెలిపారు. దేశ ప్రయోజనాల కోసం ధైర్యంగా నిర్ణయాలు తీసుకున్న ఇందిరాగాంధీ

నాయకత్వం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను, ఇందిరాగాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆమెకు మనం అర్పించే నిజమైన నివాళి అని నాయకులు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కాపా డాక్టర్ చంద్రకళ, డాక్టర్స్ సెల్ అధ్యక్షులు డాక్టర్ సెల్ కాపా మురళి కృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బీడీకే రత్నం, మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, జిల్లా కాంగ్రెస్ నాయకులు పోదిల హరినాథ్, మచ్చ వెంకటేశ్వరరావు (బుజ్జి), మిట్టపల్లి నాగి ధర్నా రాజశేఖర్, ఆది ఆనందరావు, పమ్మి వెంకటేశ్వర్లు, పల్లపు కొండలు రావు, రేచర్ల సత్యం, బొర్రా గోవిందరావు, వాడపల్లి రామారావు, తేజావత్ రాము, బొడ్డు కృష్ణయ్య, ఏదునూరి శ్రీను (బుజ్జి), ఖమ్మ మీరా, గుత్తికొండ వీరబాబు, పర్సా రవి, మిట్టపల్లి శ్రీనివాసరావు, జాలాది రామకృష్ణ, చీమల రాకేష్, వేముల కుమార్ బాబు, నార్వనేని గోపాలరావు, గాంధీ ప్రవీణ్, బుడిగి వెంకన్న, షేక్ ఖాసీం, పానెం భాస్కర్, తేజావత్ నాగేశ్వరావు, షేక్ ఉద్దండు, మోదుగు వెంకటి, వంకుడోతూ భిక్యా, కొల్లి రమేష్, ఆత్మకూరి షాసగిరి, చింతనిప్పు ప్రసాద్, కంభంపాటి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు..

వైరా లయన్స్ క్లబ్ కుట్టు మిషన్ కేంద్రాన్ని పరిశీలించిన సతీష్ కుమార్ కోడె



ఖమ్మం/ వైరా టౌన్ అక్టోబర్ 31 (అక్షరం న్యూస్)

వైరా లోని 20వ వార్డులో వార్డు కౌన్సిలర్ ఉండు వరలక్ష్మి శ్యాంబాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కుట్టు మిషన్ కేంద్రాన్ని ఫస్ట్ వైస్ డిస్టిక్ గవర్నర్ సతీష్ కుమార్ కోడె శుక్రవారం రాత్రి పరిశీలించారు. కుట్టుమిషన్ కేంద్రంలో ఎంత మంది శిక్షణ తీసుకున్నారు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ కోడె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ముఖ్యంగా యువత సాధించలేనిది ఏమీ లేదని ఇంటిలో ఒక్క మహిళ ఆర్థికంగా ఎదిగితే ఆ కుటుంబం అంతా కలకాలం సుఖసంతోషాలతో ఉంటుందని ఆయన అన్నారు. వైరాలో కుట్టుమిషన్ కేంద్రంలో శిక్షణ తీసుకున్న మహిళలను యువతులను శిక్షణ వివరాలను అడిగి తెలుసుకున్నారు అనంతరం ఫాస్టెస్ట్ గవర్నర్ డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ

ఇప్పటి వరకు అనేక మందికి గత నాలుగు సంవత్సరాలుగా ఆర్థికంగా ఇబ్బంది పడుతూ కుటుంబ భారం మోయలేకపోతున్న శిక్షణ పొందిన మహిళలకు రాయితీతో కూడిన కుట్టు మిషన్లు అందించామని 20వ వార్డులో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రతి ఆరు నెలలకు ఒకసారి విడతలవారీగా శిక్షణ అందించి వారికి కుట్టుమిషన్లు అందించడానికి చొరవ తీసుకుంటున్నామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కేంద్రంలో శిక్షణ పొందిన మహిళలు యువతులు గత ఆరు నెలలుగా శిక్షణ పొందుతున్నారని వారికి త్వరలో శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్స్ అందిస్తామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ యానాలమోహన్ రెడ్డి మాట్లాడుతూ కుట్టుమిషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి వారికి శిక్షణ ఇచ్చి వారి సొంతంగా ఆర్థికంగా బలపడేలా శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయటం పట్ల కౌన్సిలర్ వుండ్రు వరలక్ష్మి శ్యాంబాబులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎల్సిఐఎఫ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు జి ఇ టీ కొ ఆర్డినేటర్ వుండ్రు శ్యామ్ బాబు జోన్ చైర్మన్ తోటకూర శ్రీకాంత్ జిల్లా క్యాబినెట్ జాయింట్ ట్రెజరర్ పెనుగొండ ఉపేందర్ రావు క్లబ్స్ కోఆర్డినేటర్ తూ మ్ములూరి మురళి రెడ్డి జిల్లా కమిటీ సభ్యులు నూకల ప్రసాదరావు వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొల్ల రాంబాబు ఉపాధ్యక్షులు ఏపూరి రాజారావు మరికంటి రాంగోపాల్ గంగవరపు కిషన్ రాయ్ అవని క్లబ్ అధ్యక్షురాలు గద్దె నీరజ సెక్రెటరీ సుగ్గల మాధవి రాయల విజయలక్ష్మి నాళ్ల నాగమల్లేశ్వరి వనమా సునీత గుడ్ల శేషు ఈడుపుగంటి రత్నకుమారి వడ్లమూడి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

భారతదేశ కీర్తి పతాకాన్ని ప్రపంచవ్యాప్తంగా ఎగర వేసిన ధీరవనిత ఇందిరా గాంధీ..

- ఇందిరా గాంధీ వర్ధంతి కి ఘన నివాళులు అర్పించిన..
- తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఖమ్మం/తల్లాడ టౌన్ అక్టోబర్ 31 (అక్షరం న్యూస్)

భారతదేశ మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా శనివారం తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుండేటి వీరారెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి గోవిందు శ్రీనివాసరావు, మండల కమిటీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజకీయ చరిత్రలో తనదైన చెరగని ముద్ర వేసిన ధీశాలి, భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రిగా దేశానికి విశేష సేవలందించిన మహానేత శ్రీమతి ఇందిరా గాంధీ అన్నారు . దేశంలోని పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి, సామాజిక న్యాయం, ఆర్థిక సమానత్వం లక్ష్యంగా తన పాలనలో అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారన్నారు . 1969లో ప్రధాన వాణిజ్య బ్యాంకులను జాతీయం చేసి బ్యాంకింగ్ సేవలను సామాన్య ప్రజలకు, గ్రామీణ ప్రాంతాలకు విస్తరించేందుకు చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారన్నారు . పేదరిక నిర్మూలన లక్ష్యంగా గరీబీ హటావో నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. భూమిలేని పేదలు, వ్యవసాయ కూలీలు, చిన్న, సన్నకారు రైతుల సంక్షేమం కోసం భూసంస్కరణలకు ప్రాధాన్యతనిచ్చారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల అభ్యున్నతి, మహిళల సాధికారత, విద్య, ఆరోగ్యం, గ్రామీణాభివృద్ధి వంటి అంశాలపై దృష్టి సారించారు. దేశ ఐక్యత, సమగ్రత, స్వావలంబనను బలోపేతం చేయడంతో పాటు అంతర్జాతీయ వేదికపై భారతదేశ ప్రతిష్ఠను పెంపొందించేందుకు కృషి చేశారు. 1971 భారత--పాకిస్థాన్ యుద్ధ సమయంలో దేశానికి నాయకత్వం వహించి, బంగ్లాదేశ్ ఆవిర్భావానికి దారితీసిన చారిత్రాత్మక పరిణామాల్లో కీలక పాత్ర పోషించారన్నారు .ఆమె రాజకీయ జీవితంలో అనేక విజయాలు, వివాదాలు, విమర్శలు, చారిత్రక పరిణామాలు చోటుచేసుకున్నప్పటికీ, ఆమె తీసుకున్న నిర్ణయాలు భారతదేశ రాజకీయ, ఆర్థిక, సామాజిక చరిత్రపై చెరగని ముద్ర వేశాయి. దేశానికి ఆమె అందించిన సేవలను, ధైర్యసాహసాలను, నాయకత్వ పటిమను స్మరించుకుంటూ ఆ మహానేత కు ఘన నివాళులు అర్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మల్లవరం గ్రామపంచాయతీ సర్పంచ్ కటికి కిరణ్ కుమార్, బీసీ సెల్ తల్లాడ మండల అధ్యక్షుడు కోడూరు రాము, తల్లాడ మండలం టౌన్ శాఖ అధ్యక్షుడు భద్రారెడ్డి, ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షుడు నిజాముద్దీన్ , నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తాళ్ల వెంకటి, మాజీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు అంజయ్య, మాజీ సర్పంచ్ బొడ్డు వెంకటేశ్వరరావు,మాజీ జెడ్పిటిసి కంచపోగు వెంకటేశ్వర్లు, నాయకులు యుగంధర్, నాగేంద్రబాబు పడాల రత్తయ్య రామారావు, రేగళ్ల శీను, శ్రీనివాస్ రాజు, శ్రీను, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

రఘునాథపల్లి మండల కేంద్రంలో ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి



జనగామ జిల్లా/రఘునాథపల్లి/(అక్షరం న్యూస్)అక్టోబరు 31: మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 42వ వర్ధంతి సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని ఆమె విగ్రహానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారు జోడు రాంబాబుతో పాటు జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లిం గాల జగదీష్ చందర్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె మహేందర్ రెడ్డి, మాసాన్ప ల్లి లింగాజీ, మేకల నరేందర్, ఎండి. బాషుమియా, కోళ్ల రవి, కడారి మహేందర్, కావటి భాస్కర్, చెంచు రమేష్, వడ్లకొండ శివప్రసాద్. మడికంటి మధు, ఇబ్రహీం పాషా, జీడికంటి రాజ్ కు మార్, యాద రాము, బానోతు మహేందర్, వెంకట రెడ్డి, కోమల్ల సర్పంచ్ వల్లాల అశోక్, జక్కుల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నాలుగు లక్షల ఎల్ఓసి మంజూరు

- చేసిన ఎమ్మెల్యే రాగమయి దయానంద్
- నాలుగు లక్షల చెక్కును ఆ కుటుంబ సభ్యులకు అందజేసిన మల్లారం సర్పంచ్ కటిక కిరణ్ కుమార్ మాజీ ఉప సర్పంచ్ ఎర్రి నరసింహారావు



ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 31(అక్షరం న్యూస్)

తల్లాడ మండల పరిధిలోని మల్లావరం గ్రామంలో కాలనీకి చెందిన మేడి ప్రకాశం మనవడు మేడి మహేష్ బాబు కూతురు మేడీ తులసికి గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా మాజీ సర్పంచ్ మేడి సీతారాములు, పదవ వార్డు బాధ్యుడు మేడి బలరాం ని సంప్రదించగా మల్లవరం గ్రామ సర్పంచ్ కటికి కిరణ్ కుమార్ సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తో మాట్లాడి నాలుగు లక్షల విలువైన ఎల్ఓసి పత్రాన్ని మంజూరు చేయించారు. మంజూరు చేయించిన ఎల్ వో సి పత్రాన్ని సర్పంచ్ కటికి కిరణ్ కుమార్ మల్లవరం మాజీ ఉపసర్పంచ్ ఎర్రి నరసింహారావు చేతుల మీదుగా ఈరోజు మల్లవరం గ్రామపంచాయతీ ఆఫీసులో అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ మండల మాజీ అధ్యక్షులు భూక్య అంజయ్య తోట మురళి మేడి బలరాం మేడి శ్రీను తదితరులు పాల్గొన్నారు

సామినేని రామారావు ఆశయ

- సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి..
- సీపీఎం డివిజన్ కార్యదర్శి
- శీలం సత్యనారాయణ రెడ్డి



ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 31 (అక్షరం న్యూస్)

సామినేని రామారావు ప్రథమ వర్ధంతి సభ తల్లాడలోని స్థానిక దొడ్డ కృష్ణయ్య భవనంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఎం డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి సామినేని రామారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా శీలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతి కోసం, బడుగు బలహీన వర్గాల ఆశయాల సాధన కోసం, రైతులు, వ్యవసాయ కార్మికులు, కూలీల హక్కుల కోసం అహర్నిశలు కృషి చేసిన సామినేని రామారావు హత్యకు గురికావడం అత్యంత విచారకరమని అన్నారు. ఇలాంటి హత్యా రాజకీయాలను సీపీఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు.ప్రజల కోసం మనం చేసే పోరాటాలే సామినేని రామారావుకు మనం అందించే ఘనమైన నివాళి అని అన్నారు. రైతు సంఘం నాయకుడిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కార్యదర్శిగా పనిచేసిన సామినేని రామారావు రైతులు, వ్యవసాయ కార్మికుల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.సామినేని రామారావు ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై పనిచేయాలని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు, సేలం పకీరమ్మ, సత్తెనపల్లి నరేష్, షేక్ మస్తాన్, చల్లా నాగేశ్వరరావు, మేడి బిక్షం, ధనకొండ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

అసైన్మెంట్ భూముల సర్వే పారదర్శకంగా జరగాలి

- ప్రతి రైతుకు న్యాయం చేయాలి:- రాయల కిరణ్



ఖమ్మం/ వైరా అక్టోబర్ 31(అక్షరం న్యూస్)

రైతుల భూముల విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, అసైన్మెంట్ భూముల సర్వేలో ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగకూడదని బీఆర్ఎస్ పార్టీ పాలడుగు గ్రామశాఖ అధ్యక్షుడు, మండల సమన్వయ సభ్యుడు రాయల కిరణ్ అధికారులను కోరారు.ఖమ్మం జిల్లా వైరా మండలం పాలడుగు గ్రామ రెవెన్యూ పరిధిలో కొనసాగుతున్న అసైన్మెంట్ భూముల సర్వే రెండో రోజు కార్యక్రమంలో సర్వేయర్ లక్ష్మి, రెబ్బవరం జీపీఓతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూముల సర్వే అనేది రైతుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న అంశమని, అధికారులు ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా సర్వే నిర్వహించాలని సూచించారు. సర్వేలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. తరతరాలుగా భూములపై ఆధారపడి జీవిస్తున్న రైతులకు నష్టం కలిగించే విధంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోరాదని స్పష్టం చేశారు. ప్రతి రైతుకు న్యాయం జరిగేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వేల్పుల బుచ్చమ్మ కుమారుడు వేల్పుల కృష్ణతో పాటు,కీర్తి ధర్మయ్య, పలువురు పాల్గొన్నారు.

తల్లాడ దర్గా వద్ద పూజలు చేసిన గౌడ సంఘం నాయకులు

ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 31 (అక్షరం న్యూస్)

తల్లాడ పట్టణంలోని పాత వెలుగు ఆఫీస్ సమీపంలో ఉన్న ముస్లింల దర్గా వద్ద గౌడ సంఘం నాయకులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గౌడ సోదరులు ప్రత్యేక వస్త్రాలు ధరించి దర్గాలో పూజలు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం ముజావర్ షేక్ ఈసూబ్ హర్షం వ్యక్తం చేశారు. హిందూ ,ముస్లిం భాయి భాయి అనే పదానికి నిదర్శనంగా మతసామరస్యాన్ని కాపాడటం అభినందనీయమని ఆయన అన్నారు. తొలుత స్థానిక కాటమయ్య దేవాలయంతో పాటు తల్లాడలో ఉన్న పలు దేవాలయాల్లో వారు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ్ సంఘం నాయకులు మొక్క బసవయ్య, సున్నం తిరుపతిరావు, మాజీ ఉపసర్పంచ్ గుండ్ల వెంకటేశ్వర్లు, మొక్క సైదులు, సమ్మెట రామకృష్ణ, ఇజ్జగాని గోవిందరావు, మొక్క తిరుపతిరావు, గుండ్ల శీను, బొడ్డు రామ్ లక్ష్మణ్, బొడ్డు శీను, మొక్క కృష్ణ అర్జున్, సున్నం రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ఉద్యోగిపై కత్తితో దాడి

ఖమ్మం/వైరా అక్టోబర్ 31(అక్షరం న్యూస్)

వైరా పట్టణంలోని బి.పి. అగ్రహారం ప్రాంతంలో ఉన్న తెలంగాణ గ్రామీణ బ్యాంకులో పనిచేస్తున్న ఇద్దరు ఉద్యోగుల మధ్య నెలకొన్న వివాదం ఘర్షణకు దారితీసింది. ఈ ఘటనలో ఒక ఉద్యోగిని పై మరో ఉద్యోగి కత్తితో దాడి చేయడంతో ఆమెకు గాయాలయ్యాయి.బ్యాంకులో ఫీల్డ్ ఆఫీసర్గా పనిచేస్తున్న బి. తేజ శ్రీ ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం.. అదే బ్యాంకులో ఫీల్డ్ ఆఫీసర్గా పనిచేస్తున్న పిల్లి ప్రదీప్తో గత కొంతకాలంగా పరిచయం ఉంది. అయితే గత కొన్ని రోజులుగా ప్రదీప్ ప్రవర్తనలో మార్పు రావడంతో తనకు దూరంగా ఉండాలని తేజ సూచించినట్లు తెలిపాడు.ఈ నేపథ్యంలో అక్టోబర్ 31వ తేదీ మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో తేజ విధుల్లో ఉండగా ప్రదీప్ కూరగాయలు కోసే కత్తితో ఒక్కసారిగా దాడికి ప్రయత్నించినట్లు . ఈ క్రమంలో అడ్డుకునే ప్రయత్నం చేయగా తేజ శ్రీ కుడిచేతి వేలికి, ఎడమ చేతికి గాయాలయ్యాయని, కుడి చెంపపై కూడా గాయమైందని తెలిపారు బ్యాంకు బ్రాంచ్ మేనేజర్, హబ్ మేనేజర్ అక్కడికి చేరుకుని తనను రక్షించారని, అనంతరం గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు ఫిర్యాది పేర్కొని . తనను చంపేస్తానని ప్రదీప్ బెదిరించినట్లు పిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు పట్టణ ఎస్ ఐ పుష్పాల రామారావు తెలిపారు.

వైరా 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో



- ఆరోగ్య శిబిరం ప్రారంభం

ఖమ్మం/వైరా టౌన్ అక్టోబర్ 31 (అక్షరం న్యూస్)

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఆరోగ్య శిబిరాన్ని మున్సిపల్ చైర్పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆరోగ్య శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పీహెచ్సీ వైద్యులు డాక్టర్ బత్తినేని హర్ష, మార్కెట్ కమిటీ చైర్మన్ బొల్లా గంగారావు, మండల అధ్యక్షులు శీలం చంద్రశేఖర్ రెడ్డి, పొదిల హరినాథ్, కొల్లి రమేష్, మిట్టపల్లి శ్రీనివాసరావు, ఆనందరావు, బీక్యా తదితరులు పాల్గొన్నారు. ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609